క్లుప్తంగా

బీజేపీ జిల్లా అధ్యక్షుడిని కలిసిన నాయకులు


రాజ్‌భూపాల్‌గౌడ్‌తో నాయకులు

చేవెళ్ల: బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్‌భూపాల్‌గౌడ్ అన్నారు. శనివారం నగరంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నంతో పాటు ఆయనను మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ కోసం పనిచేసే నాయకులు, కార్యకర్తలకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు మండల నాయకులు, మున్సిపాలిటీ నాయకులు అండగా నిలబడి గెలిపించుకోవాలని సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణగౌడ్, కరికే శ్రీనివాస్, ఎం.నరేశ్, ఎ.రామకృష్ణ తదితరులు ఉన్నారు.

ఘనంగా గ్యార్మీ పండుగ


దర్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఆమనగల్లు: తలకొండపల్లి మండల కేంద్రంలోని మహబూబ్ దర్గా వద్ద గ్యార్మీ పండుగ ఘనంగా జరిగింది. జామై మసీదు అధ్యక్షుడు మహ్మద్ ఖాజాపాష, మహ్మద్ గౌస్‌పాషల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గ వద్ద చాదర్ కప్పి ఫాతేహాలు ఇచ్చి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అన్నదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్ ఉస్మాన్, సయ్యద్ షమి, సయ్యద్‌రఫీ, సయ్యద్ ఖాజామైనొద్దీన్, ఖాదర్, మహబూబ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులను కోల్పోవడం బాధాకరం


నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

దుద్యాల్: అల్లిఖాన్‌పల్లి చింతల్ చెరువు ఘటనలో దుద్యాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ, 8వ తరగతులు చదువుతున్న ప్రణతి, వృక్షితలను కోల్పోవడం బాధాకరమని మండల విద్యాధికారి విజయ రామారావు పేర్కొన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో విద్యార్థుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించి, మౌనం పాటిస్తూ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. తరగతిగదిలో శ్రద్ధగా పాఠాలు వినడంతో పాటు బాగా చదువుకునే వారని గుర్తు చేశారు. సెలవు రోజుల్లో ఎవరు కూడా ఈతకు వెళ్లొద్దని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మల్లప్ప, రవీందర్‌గౌడ్, సుధాకర్‌రావు, అభయ్ కుమార్, రవినాయక్, శ్రీనివాస్, ముకంద రెడ్డి, రమేశ్, వాహీద్, నర్సింహారెడ్డి, సాలిబాయి, మాధవి, నవీన, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యం

తాండూరురూరల్: ప్రతీ కార్యకర్త కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ అన్నారు. శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలో మండలంలోని కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధారాసింగ్ మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ఆదేశాల మేరకు కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. కార్యకర్తల అభిప్రాయం తెలుసుకొని పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను కైవసం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా సర్పంచు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ మద్దతుదారులను గెలిపించుకునే బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందన్నారు.

అధిష్టానానికి సూచించిన పేర్లు ఇవే..

పెద్దేముల్ జెడ్పీటీసీ ఎస్టీ జనరల్ రిజర్వేషన్ కావడంతో అధికార కాంగ్రెస్ నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. తట్టెపల్లికి చెందిన కేతావత్ శంకర్, శివరాం నేనావత్, సుమిత్ర రాథోడ్, సురేశ్ నేనావత్, రాము జాదవ్ పేర్లను అధిష్టానానికి పంపించినట్లు విశ్వసనీయ సమాచారం. అంతేకాకుండా ప్రత్యేక బృందాలు మండలాల్లో పర్యటించి పోటీ చేయనున్న అభ్యర్థులపై సర్వేచేయించి ఎమ్మెల్యేకు రిపోర్ట్ పంపనున్నట్లు తెలుస్తోంది. ఎంపీపీ అభ్యర్థి విషయంలో ఇంకా స్పష్టత రాలేదని చెబుతున్నారు.

అయోమయం!

ఎన్నికల షెడ్యూల్ వచ్చినా తొలగని టెన్షన్

- 8న వచ్చే కోర్టు తీర్పుపైనే అందరి దృష్టి
- ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ఆశావహులు



షాబాద్: స్థానిక ఎన్నికలపై ఆశావహుల్లో అనిశ్చితి నెలకొంది. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసినప్పటికీ, స్థానిక పదవుల కోసం ఏడాదిన్నరగా ఎదురుచూస్తున్న వారిలో ఉత్సాహం కనిపించడం లేదు. రాజ్యాంగపరమైన సమస్యలతో ముడిపడిన ఈ పరిస్థితిలో ఎన్నికలు జరుగుతాయా లేదా, జరిగితే ప్రస్తుత రిజర్వేషన్ల ప్రకారమా లేక పాత విధానంతోనా అన్న చర్చ జరుగుతోంది. రిజర్వేషన్లు అనుకూలంగా వచ్చినప్పటికీ ఆశావహులు ధైర్యంగా అడుగులు వేయడం లేదు. కోర్టు తీర్పు వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయంపై స్పష్టత కోసం మరో మూడు రోజులు ఆగాల్సిందే. అనుకూల ఫలితాలు వచ్చినవారు కూడా తదుపరి అడుగులు ఎలా వేయాలో తెలియక గందరగోళంలో పడ్డారు.

తీర్పు ప్రతికూలమైతే..

మండలంలో 1 జెడ్పీటీసీ స్థానం, 15 ఎంపీటీసీ స్థానాలు, 41 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. పార్టీ గుర్తులపై జరిగే జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్‌ఎస్, బీజేపీల నుంచి అభ్యర్థులు పోటీ పడే అవకాశం ఉంది. వీరితో పాటు స్వతంత్రులు కూడా బరిలోకి దిగే అవకాశం ఉంది. ఒక్కో స్థానానికి కనీసం పది మంది అభ్యర్థులు పోటీలో ఉండనున్నారు. పార్టీ గుర్తులకు అతీతంగా జరిగే సర్పంచ్ స్థానాలకు ముగ్గురు నుంచి నలుగురు చొప్పున సుమారు 165 మంది పోటీచేసే అవకాశం ఉంది.

మరో నాలుగు రోజులు..

స్థానిక సంస్థల ఎన్నికలు ఏడాది కాలంగా వాయిదా పడుతూ ఎట్టకేలకు షెడ్యూల్ వచ్చేసింది. అన్నీ సవ్యంగా జరిగితే మొదటి దశ నామినేషన్లు మరో నాలుగు రోజుల్లో ప్రారంభమవుతాయి. రిజర్వేషన్ల అంశం కోర్టు పరిధిలో ఉండటంతో ఆశావహులు అక్టోబర్ 8 వరకు వేచి ఉండాలి. ఈ పరిస్థితిలో ముందుకు అడుగేయడమే సరైనదని కొందరు భావిస్తున్నారు. ఖర్చుల విషయంలో కూడా జాగ్రత్తగా ఉంటున్నారు. ఇప్పటి నుంచి పెట్టుబడి పెడితే, పరిస్థితి ప్రతికూలమైతే నష్టపోతామని కొందరు భావిస్తున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్‌ఎఫ్) నిరుపేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డుకు చెందిన కృష్ణకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.56వేల చెక్కు మంజూరు కాగా.. శనివారం పట్టణంలోని ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఆయన చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారన్నారు. పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వం సీఎంఆర్‌ఎఫ్ నిధులను అందిస్తోందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్‌బాబర్, నాయకులు అగ్గనూరి బస్వం, తిరుపతిరెడ్డి, గోవర్ధన్‌గౌడ్, కృష్ణారెడ్డి, చంద్రశేఖర్, కృష్ణ, ఖాదీర్ తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


అవినాశ్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పట్నం అవినాశ్‌రెడ్డి

షాబాద్: రాష్ట్ర అభివృద్ధి బీఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో బొబ్బిలిగామ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్‌ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బొబ్బిలిగామ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బేగరి విజయలక్ష్మి, బేగరి అనిల్, ఆవుల అంజయ్య, బైండ్ల కృష్ణ, వినయ్‌కుమార్‌రెడ్డి, బేగరి పెద్ద అనిల్, జోగు ప్రవీణ్‌తో పాటు పలువురు అవినాశ్‌రెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా ఆయన వారందరికీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ఎన్నికలు ఏవైనా తెలంగాణలో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలలో అన్ని స్థానాల్లో బీఆర్‌ఎస్ కైవసం చేసుకుంటుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చి మోసం చేసి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. 70 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఏ ఒక్క మంచి చేయలేదన్నారు. గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మాజీ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేశారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను ఓటు అడిగే హక్కు బీఆర్‌ఎస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గూడూరు నర్సింగ్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, మాజీ జర్పంచ్‌లు సుధాకర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

ఇంద్రారెడ్డి ఆశయ సాధనకు కృషి


షాబాద్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు


శంకర్‌పల్లి: పట్టణ చౌరస్తాలో..


మొయినాబాద్‌లో..

షాబాద్: మాజీ హోంశాఖ మంత్రి స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఇంద్రారెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. మరుపురాని ప్రజానేత ఇంద్రారెడ్డి అని, నిరంతరం ప్రజా సంక్షేమం కోసం ఆలోచన చేసిన నాయకుడని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గూడూరు నర్సింగ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు నర్సింహారెడ్డి, సుధాకర్‌రెడ్డి, రమేశ్‌యాదవ్, దేవేందర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

సేవలు చిరస్మరణీయం

మొయినాబాద్: మాజీ హోంశాఖ మంత్రి స్వర్గీయ పి.ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా శనివారం మున్సిపాలిటీలో బీఆర్‌ఎస్ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎంతో ఉందని నాయకులు గుర్తుచేసుకున్నారు. ఆయన ఆశయ సాధనకు పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, కొత్త నర్సింహారెడ్డి, మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు కోట్ల నరోత్తంరెడ్డి, సుధాకర్‌యాదవ్, నాయకులు సత్తిరెడ్డి, సుధాకర్‌గౌడ్, నర్సింహారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీశైలం, సత్యం, జంగయ్య తదితరులు ఉన్నారు.

శంకర్‌పల్లిలో..

శంకర్‌పల్లి: పట్టణ చౌరస్తాలో శనివారం స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి జయంతిని బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు. జోహార్ ఇంద్రన్న అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శశిధర్‌రెడ్డి, నాయకులు నారాయణ, మాణిక్యరెడ్డి, బాలక్రిష్ణ, నర్సింలు, మహేందర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్, నారాయణ, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

దేవాలయ కమిటీ చైర్మన్ దినేశ్‌రెడ్డి


ఆలయ చైర్మన్‌కు విరాళం అందజేస్తున్న అర్ల యాదయ్యయాదవ్

షాద్‌నగర్‌రూరల్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ నారం దినేశ్‌రెడ్డి అన్నారు. శనివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోగల ఎలికట్ట శివమారుతీ రామాలయంలో దూప, దీప నైవేద్యం ఖర్చుల నిమిత్తం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు అర్ల యాదయ్యయాదవ్ రూ.11వేల విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా నారందినేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ దైవ మార్గాన్ని ఎంచుకొని ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం దాతను ఆయన అభినందించారు. కార్యక్రమంలో అంబ భవానీమాత దేవాలయ కమిటీ చైర్మన్ ముత్యాలరాజు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు కావలి శ్రీశైలం, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ చంద్రయ్య, మాజీ వార్డు సభ్యులు నారం శ్రీపాదరెడ్డి, బుడ్డ నర్సింహ, నాయకులు సంజీవయాదవ్, పెంటారెడ్డి, శివ, సురేందర్, యాదగిరి, మహేశ్ యాదవ్, లక్ష్మయ్యయాదవ్, నరేశ్‌యాదవ్, యాదయ్య, ఆంజనేయులుగౌడ్, సురేశ్‌యాదవ్, కృపాదరెడ్డి, యాదగిరి, నారాయణ, రాజేశ్‌గౌడ్, లింగం, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు

ఘనంగా స్వామివారి పల్లకీసేవ


పూజల్లో పాల్గొన్న భక్తులు

షాద్‌నగర్‌రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని చాడమ్మగుట్ట ఆంజనేయస్వామి దేవాయలంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజాము నుంచి అభిషేకం, ప్రత్యేక పూజలు, పల్లకీసేవ వంటి కార్యక్రమాలు జరిగాయి. భక్తుల భజనలు, పాటలు, ఆంజనేయస్వామి, శ్రీరాముడి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అర్చకులు రఘుపతి రావు, రాఘవేంద్రచార్య, కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీశైలంగౌడ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యతో ఉజ్వల భవిష్యత్తు


మురళీనాయక్‌ను సన్మానిస్తున్న పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్

కడ్తాల్: ఉన్నత విద్యతో భవిష్యత్తు ఉజ్వల మయమవుతుందని పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండల పరిధి మైసిగండి మురళీనాయక్.. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఎలక్ట్రానిక్స్‌లో పీహెచ్‌డీ పూర్తి చేసి, ఇటీవల పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మరళీనాయక్‌ను పలువురితో కలిసి ఆయన సన్మానించి, అభినందించి మాట్లాడారు. మైసిగండిలో తొలిసారిగా పీహెచ్‌డీ సాధించిన వ్యక్తిగా మురళీ నిలిచారని, ఆయనను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దుద్యానాయక్, నాయకులు జవహర్‌లాల్, హీరాసింగ్, పాండు, తులసీరాం, తారాసింగ్, రాము, శేఖర్, శివ, శంకర్‌గౌడ్, అశోక్‌నాయక్ తదితరులు ఉన్నారు.

క్రీడలతో మానసిక వికాసం

కడ్తాల్: క్రీడలతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం పెంపొందుతుందని వీఆర్3 కన్స్ట్రక్షన్ అండర్ డెవలపర్ సాయికుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో క్రీడాకారులకు ఆయన స్పోర్ట్స్ జెర్సీని అందజేసి మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారులను స్వచ్ఛంద సంస్థలు, నాయకులు ప్రోత్సహించి, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని సూచించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు వరికుప్పల రాజు, క్రీడాకారులు చేగూరి మహేశ్, రవి, మహేందర్, సన్ని అనిల్, మణికంఠ, మహేశ్, సందీప్, శేఖర్, రాజు, అఖిల్, కిరణ్ తదితరులు ఉన్నారు.

నేడు ఆర్‌ఎస్‌ఎస్ కవాతు

కొడంగల్ రూరల్: ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా కొడంగల్‌లో స్వయం సేవకులతో నిర్వహించనున్న కవాత్‌ను విజయవంతం చేయాలని సభ్యులు పేర్కొన్నారు. స్వయం సేవకులు యూనిఫామ్ ధరించి పాల్గొనాలని కోరారు. ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయం నుంచి బస్టాండు సమీపంలోని అభయాంజనేయ స్వామివారి దేవాలయం వరకు నిర్వహించనున్న పథ సంచలన కార్యక్రమానికి స్వయం సేవకులు సమయానికి చేరుకోవాలని సూచించారు.

టికెట్ కేటాయించాలని దరఖాస్తు

తాండూరు రూరల్: జెడ్పీటీసీ జనరల్ రిజర్వు కేటగిరిలో ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్నారు. తమకే టికెట్ కేటాయించాలని కోరారు. ఖాంజాపూర్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ వెంకట్‌రెడ్డి, ఐనెల్లికి చెందిన హరిశ్వర్ రెడ్డి, ఓగిపూర్‌కు చెందిన హర్షవర్ధన్‌రెడ్డి, కరన్‌కోట్ చెందిన శరణు బసప్ప, సంగెంకలాన్‌కి చెందిన రవిగౌడ్, మిట్టబాసుపల్లికి చెందిన జగదీశ్‌లు దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం

ఆరోగ్యమే మహాభాగ్యం

యోగనందా మహర్షి

దుద్యాల్: ఆరోగ్యమే మహాభాగ్యమని జ్ఞానత పోవనం యోగానంద మహర్షి పేర్కొన్నారు. ఆరోగ్య పరిరక్షణకు ప్రతీరోజు ఆహార నియమాలు పాటించాలని సూచించారు. దుద్యాల్, సోమ్లనాయక్ తండా గ్రామాల మధ్య ఏర్పాటు చేసిన జ్ఞాన తపోవనం నాల్గవ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగానంద మహర్షి భక్తులకు పలు సందేశాలు ఇచ్చారు. ఔషధ గుణాలు కల్గిన మొక్కలను సేకరించి ఆహారం తయారు చేసుకోవాలని సూచించారు. అనంతరం జ్ఞానతపోవనం వద్ద కాషాయ జెండాను ఆవిష్కరించారు.

వైభవంగా అమ్మవారి శోభాయాత్ర


అమ్మవారి శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు

షాబాద్: నవరాత్రులు పూజలందుకున్న దుర్గా మాత విగ్రహాలను శుక్రవారం అర్ధరాత్రి, శనివారం నిమజ్జనానికి తరలించారు. మండల పరిధిలోని చందనవెళ్లిలో అమ్మవారి నిమజ్జన శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, అమ్మవారి పాటల మధ్య యువకుల కేరింతలతో ఊరేగింపు కొనసాగించారు. శోభాయాత్రలో కళాకారుల ప్రదర్శనలు కట్టుకున్నాయి. కార్యక్రమంలో నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు తదితరులు ఉన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి


ఎమ్మెల్యే కసిరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

ఆమనగల్లు: ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే విజయానికి సోపానమన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద పలువురికి మంజూరైన చెక్కులను.. శనివారం నగరంలోని తన నివాసంలో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కొందరు సన్మానించి, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

అవకాశం ఇవ్వండి..

స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే కసిరెడ్డిని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు రమేశ్‌గౌడ్ కోరారు. నగరంలోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. 15 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నానని, తన సేవలు గుర్తించి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్వర్‌రావ్, యాదయ్యగౌడ్, జగన్‌గౌడ్, రమేశ్‌గౌడ్, సురేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్ మార్చండి


సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

ఆమనగల్లు: రీజనల్ రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్‌ను మార్చి, పాత అలైన్‌మెంట్‌ను కొనసాగించాలని సీపీఎం నాయకుడు కానుగుల వెంకటయ్య డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల పోరాట కమిటీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులను సంప్రదించకుండా, గ్రామసభలు నిర్వహించకుండా రోడ్డు అలైన్‌మెంట్‌ను ప్రభుత్వం ఎలా ప్రకటించిందని ఆరోపించారు. ట్రిపుల్‌ఆర్ పేరుతో భూములను బలవంతంగా లాక్కుంటుందని విమర్శించారు. ట్రిపుల్ ఆర్‌తో పాటు రైల్వేలైన్ నిర్మాణానికి భూసేకరణ జరుగుతున్నాయన్న వార్తలు వస్తున్నాయని, దీనిపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని కోరారు. భూములు కోల్పోతున్న వారికి మార్కెట్‌ధరకు మూడింతలు పరిహారం అందించాలన్నారు. ప్రస్తుత అలైన్‌మెంట్ మార్చి పాత అలైన్‌మెంట్‌ను కొనసాగించాలని కోరారు. అలైన్‌మెంట్‌కు వ్యతిరేకంగా ఈ నెల 6న నిర్వహించే ధర్నాలో భూ నిర్వాసితులు అధిక సంఖ్యలో పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పరమేశ్, వెంకటస్వామి, శివశంకర్, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.